క్లుప్తంగా

కేసీఆర్‌ను కలిసిన చిరుమర్తి లింగయ్య



మాజీ సీఎం కేసీఆర్‌తో కరచాలనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నకిరేకల్: తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌ను ఎర్రవల్లిలో శనివారం రాత్రి నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్‌ఎస్‌ను క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని కేసీఆర్ సూచించారని చిరుమర్తి తెలిపారు. 2009 నవంబర్ 29న తెలంగాణ సాధనే లక్ష్యంగా కేసీఆర్ దీక్ష ప్రారంభించారని గుర్తు చేశారు. ఆయన సేవలను తెలంగాణ రాష్ట్రానికి అవసరమన్నారు. ఆయన వెంట నకిరేకల్ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు ఉన్నారు.

14న లోక్ అదాలత్

కట్టంగూర్ : లోక్ అదాలత్ ద్వారా న్యాయ వివాదాలను సత్వరమే పరిష్కరించుకోవచ్చని కట్టంగూర్ ఎస్‌ఐ ఎం రవిందర్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 14న అన్ని న్యాయస్థానాల్లో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. లోక్ అదాలత్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రచారం చేస్తున్నామని తెలిపారు. కక్షిదారులు లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలన్నారు.

కుర్చీలు బహూకరణ

చిట్యాల: మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ఆ గ్రామానికి చెందిన నర్రా జనార్దన్‌రెడ్డి 20 కుర్చీలను శనివారం ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జానకి మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు సహకరిస్తున్న దాతలకు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ

నకిరేకల్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.నకిరేకల్ పట్టణంలోని తన క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయ నిధి కింద మండలానికి చెందిన 73మందికి రూ.23.43లక్షలు, కేతేపల్లి మండలానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు రూ.12.91 లక్షల చెక్కులను శనివారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, గాజుల సుకన్యశ్రీనివాస్, నకిరేకంటి ఏసుపాదం, కంపసాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.


ఆర్టీసీ డిపోలో కార్తీక మాస వన భోజనాలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న డిప్యూటీ ఆర్‌ఎం మాధవి

నల్లగొండ రూరల్: నల్లగొండ ఆర్టీసీ డిపోలో కార్తీక మాసం సందర్భంగా డిపో ఉద్యోగులకు శుక్ర, శనివారాల్లో వన భోజనాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ ఆర్‌ఎం మాధవి మాట్లాడుతూ కార్తీక మాస వనభోజనాల కార్యక్రమం నిర్వహించడం సంస్థ ఉద్యోగుల ఐక్యతకు నిదర్శనమన్నారు. ఇకముందు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీనాథ్, అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, గ్యారేజ్ ఇన్‌చార్జి వెంకట్‌రెడ్డి, అన్నమ్మ, కవిత, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ యూత్‌డే పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీజేఎస్ నాయకులు

నల్లగొండ రూరల్: అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని తెలంగాణ యూత్‌డేగా ప్రకటించాలని టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం శ్రీకాంతాచారి విగ్రహం వద్ద డిసెంబరు 3న హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించే తెలంగాణ యూత్‌డే పోస్టర్‌ను విడుదల చేశారు. గత ప్రభుత్వం అమరుల స్ఫూర్తిని తుంగలో తొక్కి పాలించిందని, నిరుద్యోగుల భవిష్యత్‌ను అంధకారం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులు, యువత సమస్యలపై దృష్టి సారించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. జా బ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు భర్తీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా నాయకులు నర్సింహాచారి, యాదయ్య, వీరానాయక్, అనిల్, సతీష్, నర్సింహ, వినోద్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజుగా చూడడమే లక్ష్యం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం
- రైతు పండుగ సభకు తరలిన కర్షకులు





నకిరేకల్: రైతు బస్సుయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం, బస్సు నడుపుతున్న ఎమ్మెల్యే

నకిరేకల్ : రైతును రాజుగా చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం మహబుబ్‌నగర్‌లో జరగబోయే రైతు పండుగ కార్యక్రమానికి నకిరేకల్ మండలం నుంచి వెళ్తున్న రైతుల బస్సు యాత్రను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా బస్సును కొద్ది దూరం నడిపి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజితా శ్రీనివాసగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, మండల వ్యవసాయాధికారి ఎండీ జానిమీయా, ఏఈఓలు లింగయ్య, విక్రమ్, సందీప్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ తరలివెళ్లిన రైతులు

మునుగోడు: రాష్ట్ర ప్రభుత్వం శనివారం మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహించిన రైతు పండుగకు మునుగోడు మండలానికి చెందిన పలువురు రైతులు తరలివెళ్లారు. స్థానిక వ్యవసాయ అధికారులు ప్రత్యేకంగా ఓ బస్సుని ఏర్పాటు చేసి 60 మంది రైతులను తరలించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పద్మజ, పాల్గొన్నారు.

నాంపల్లి : మహబూబునగర్ జిల్లాలో ప్రభుత్వం నిర్వహించే రైతు పండుగ విజయోత్సవ సభకు శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాంపల్లి నుంచి బస్సులో 50మంది రైతులు, సంబంధిత అధికారులు బయలుదేరారు. వారిలో ఏఓ శివ, వ్యవసాయ విస్తరణ అధికారి నాంపల్లి సాయికుమార్, మార్కెట్ డైరెక్టర్ పూల యాదగిరి, రైతులు ఉన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం

చిట్యాల: ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా రైతు పండగ కార్యక్రమంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని వెలిమినేడు గ్రామంలో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారంతా కలిసి మహబూనగర్‌లో జరగనున్న రైతు పండగ కార్యక్రమానికి తరలి వెళ్లారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, డైరెక్టర్‌లు బోయపల్లి స్వామి, టీకుల కవిత, మేడి స్వామి, మాజీ సర్పంచ్‌లు దేశబోయిన మల్లమ్మ, సామిడి మోహన్‌రెడ్డి, నాయకులు చీమల వీరేశం, అంతటి నర్సింహ, మారగోని యాదయ్య, సత్యనారాయణ, దేశబోయిన మల్లేష్, కాటం సత్తయ్య, చింతకింది వెంకటేష్ పాల్గొన్నారు.

కనగల్: మహబూబ్ నగర్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం జరిగిన రైతు పండుగ కార్యక్రమానికి కనగల్ మండలం నుంచి 75 మంది రైతులు తరలివెళ్లారు. అంతకుముందు కార్యక్రమాన్ని ఏఓ అమరేందర్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈఓలు మౌనిక, విజయలక్ష్మి, కీర్తన, నాయకులు కూసుకుంట్ల రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, గౌని నరేష్, వరికుప్పల రవి, చనగాని రమేష్ తదితరులు ఉన్నారు.



మునుగోడు : మహబూబ్‌నగర్ వెళ్తున్న రైతులు



చిట్యాల: పాలాభిషేకం చేస్తున్న నాయకులు



కనగల్ : జెండా ఊపి ప్రారంభిస్తున్న ఏఓ

మధ్యాహ్న భోజన మెనూ పాటించాలి

- డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు



నోముల హైస్కూల్‌లో బియ్యాన్ని పరిశీలిస్తున్న డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు

నకిరేకల్: ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన మెనూ పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి (డీఎస్‌ఓ) వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం ఆయన నకిరేకల్‌లోని సివిల్ సప్లయీస్ గోదాము, నెల్లిబండ శివారులో ఉన్న రైస్ మిల్‌ను సందర్శించి స్టాక్ వివరాలు పరిశీలించారు. ఆ తర్వాత నోముల గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌ను సందర్శించారు. మధ్యాహ్న భోజనం అమలు తీరును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం పిల్లలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఆయన వెంట జిల్లా సివిల్ సప్లయీస్ డీఎం హరీష్, తహసీల్దార్ జమీరుద్దీన్, ఎంఈఓ నాగయ్య, డీటీసీఎస్ జ్యోతి ఉన్నారు.

● 'రైతు పండుగ' వీక్షణ



మహబూబ్‌నగర్ జిల్లాలో శనివారం జరిగిన రైతు పండుగ మహాసభను తిప్పర్తి రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఎల్‌ఈడీ స్క్రీన్‌పై వీక్షిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్‌కుమార్, ఇతర అధికారులు, నాయకులు -తిప్పర్తి

నేటి నుంచి క్రికెట్ పోటీలు

నల్లగొండ: కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 1నుంచి పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో నల్లగొండ ప్రీమియర్ లీగ్ సీజన్–5 క్రికెట్ పోటీలు ప్రారంభం కానున్నాయని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలను నకిరేకల్, మిర్యాలగూడ ఎమ్మెల్యేలు వీరేశం, లక్ష్మారెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. పోటీలకు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు.

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

- నకిరేకల్ న్యాయసేవా కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి ఆరీఫ్



విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి షేక్ ఆరీఫ్

కేతేపల్లి: బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని నకిరేకల్ మండల న్యాయసేవా కమిటీ చైర్మన్ (జూనియర్ సివిల్ జడ్జి) షేక్ ఆరీఫ్ అన్నారు. న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం కేతేపల్లి మండలంలోని కొర్లపహాడ్ మోడల్‌స్కూల్ విద్యార్థులకు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాలతో అనారోగ్య సమస్యలతో ఏర్పాడటంతో పాటు న్యాయ పరమైన సమస్యలు వస్తాయని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే పాఠశాల ప్రిన్సిపాల్‌కు, దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్‌లో సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా వక్తృత్వ, ఉపన్యాస పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పూజర్ల శంభయ్య, శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ మమత, సేవా సమితి ప్రతినిధులు బి.ప్రకాశ్‌రావు, డి.సోమయ్య, వి.వెంకన్న పాల్గొన్నారు.

నిబద్ధతతో పనిచేస్తేనే సమాజంలో గుర్తింపు



కేతేపల్లి : ఉద్యోగ విరమణ పొందిన శ్రీనివాస్ దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కేతేపల్లి: నిబద్ధతతో పనిచేసే ఉద్యోగులకే సమాజంలో గుర్తింపు లభిస్తుందని కేతేపల్లి మాజీ ఎంపీపీ బడుగుల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మండలంలోని భీమారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గుణగంటి శ్రీనివాస్ ఉద్యోగ విరమణ అభినందన కార్యక్రమాన్ని శనివారం ఆ పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైందని అన్నారు. ఒక వ్యక్తి ఉన్నత స్థానంలో ఉన్నాడంటే దానికి ఉపాధ్యాయుడే కారణమన్నారు. లింగయ్య తొమ్మిదేళ్లుగా భీమారం పాఠశాలలో అనేక మంది విద్యార్థులను తీర్చిదిద్దారని కొనియాడారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన శ్రీనివాస్ దంపతులను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం భిక్షమయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శైలజ, కుంభం ప్రభాకర్, పాలిటెక్నిక్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ తొట్ల లక్ష్మయ్య జగదాంబ, అగ్రికల్చర్ అధికారి శ్రీధర్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి

కట్టంగూర్ : ఆశ వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న లెప్రసీ, పల్స్‌పోలియో సర్వే బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులు పెంజర్ల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కట్టంగూర్‌లో పీహెచ్‌సీ వైద్యాధికారి శ్వేతకు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్‌లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఆశవర్కర్‌లు చెరుకు జానకి, తవిటి వెంకటమ్మ, చెవుగోని ధనలక్ష్మి ఉన్నారు.

2నుంచి ఇంటింటి సర్వే

నాంపల్లి : వైద్య సిబ్బంది డిసెంబర్ 2 నుంచి మండలంలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించి కుష్టు రోగులను గుర్తించాలని మండల వైద్యాధికారులు ఇశ్రత్, తరుణ్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్యసిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడారు. సమావేశంలో సీహెచ్‌ఓ ఏకనాథం, అంజలి, డాక్టర్ దువ్వ నవీన్, కళ్యాణి, సంతోష, తస్లీమా, ప్రణయ్ పాల్గొన్నారు.

ఉప్పలగట్టు రోడ్డు ప్రారంభం

చండూరు(గట్టుప్పల్) : మండల కేంద్రంలోని ఉప్పల్‌గట్టు వీరభద్ర స్వామి దేవాలయం ఘాట్‌రోడ్డును శనివారం ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సతీమణి కోమటిరెడ్డి లక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దారు రాములు, ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి, నామని జగన్నాథం, యాదగిరి రెడ్డి పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

తిప్పర్తి : వసతిగృహ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని మండల ప్రత్యేక అధికారి, మార్కెటింగ్ ఏడీ ఛాయాదేవి అన్నారు.శనివారం ఆమె మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల, బీసీ బాలుర ,కస్తూరీబా ఆశ్రమ పాఠశాల, ఆదర్శపాఠశాలల వసతి గృహాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. వెంట ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్‌ఓ రాజరాజేశ్వరీ తదితరులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

నార్కట్‌పల్లి : ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ వెంకటేశ్వరరావు సూచించారు. శనివారం మండల పరిధిలోని ఏపీ లింగోటంలోని ఎస్సీ కాలనీలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయం సూపరింటెండెంట్ శ్రీలత, ఆర్‌ఐ తరుణ్, సైదిరెడ్డి ఉన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కేతేపల్లి: బడుగులకు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కేతేపల్లి ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు కోరారు. పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం మండలంలోని చీకటిగూడెం ఎస్సీ కాలనీలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు.సమావేశంలో డీటీ సత్తార్, ఆర్‌ఐ చాంద్‌పాషా, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విజేతలకు అభినందన

చండూరు : తెలంగాణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో మండల కేంద్రంలోని గాంధీజీ విద్యా సంస్థలకు చెందిన శివ ప్రియ, శిరంశెట్టి అక్షర, ఇందులు తృతీయ స్థానం సాధించారు. ఆ విద్యార్థులను ఎంఈఓ సుధాకర్‌రెడ్డి, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు శనివారం మండల కేంద్రంలో అభినందించి సర్టిఫికెట్‌లు అందజేశారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

నల్లగొండ టౌన్: న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు శివలీల ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని లతీఫ్‌సాహెబ్ దర్గా సమీపంలోని వృద్ధులు, వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీహెచ్ లక్ష్మీబాయి, బాల వెంకట హర్షిత్, సాయి, బాల ప్రదీప్, మాధవి పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యం

చిట్యాల: అవినీతి రహిత పాలన బీజేపీతోనే సాధ్యం అని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు కునూరు సంజయ్‌దాస్‌గౌడ్ అన్నారు. చిట్యాలలో శనివారం ఆ పార్టీ డిజిటల్ సభ్యత్వ నమోదును ఆ పార్టీ నకిరేకల్ నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ గుండాల నరేష్‌గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్, జిల్లా నాయకులు కన్నెబోయిన మహాలింగం యాదవ్, వెల్దుర్తి రాజుచారి, నారబోయిన నర్సింహ, బాస్రోజు రాము తదితరులు పాల్గొన్నారు.

కార్తీక వనభోజనాల్లో జర్నలిస్టుల సందడి



నల్లగొండలోని రామ్‌నగర్ పార్క్‌లో నిర్వహించిన వనభోజనాల్లో పాల్గొన్న జర్నలిస్టులు

రామగిరి(నల్లగొండ): నిత్యం ఉరుకుల పరుగుల జీవితంలో గడిపే జర్నలిస్టులు.. అంతా ఒకచోట చేరి సందడి చేశారు. కార్తీక మాసం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని రామ్‌నగర్ పార్కులో నల్లగొండ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఒక కుటుంబ సభ్యుల్లా అందరూ ఒక్కచోట చేరి భోజనాలు చేశారు. అంతకు ముందు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు నిర్వహించారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చిన జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన టీమ్‌లకు ప్రెస్ క్లబ్ జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు, డి.సత్యనారాయణ, ఎం.యాదగిరి, వెంకటేశ్వర్లు, సోమ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు కట్టా సుధాకర్, విజయ భాస్కర్, యాదయ్య, మదనాచారి, కార్యదర్శులు జూలకంటి అశోక్ రెడ్డి, వరకాంతం కిరణ్ రెడ్డి, ఉయ్యాల లింగయ్య, సంయుక్త కార్యదర్శులు నేతి ఉపేందర్, బజరంగ్ ప్రసాద్, రవీందర్, సయ్యద్, రామకృష్ణ, కార్యవర్గ సభ్యులు జె.కృష్ణ, సత్యనారాయణ, కనకయ్య, ప్రేమ్‌కుమార్, అశోక్ కుమార్, జిల్లా యాదయ్య, తుమ్మనగోటి వెంకట్, కంది శ్రీనివాస్, భవాని ప్రసాద్, శ్రీనివాస్, ఖలీం, క్రాంతి పాల్గొన్నారు.

నకిరేకల్ వాసికి డాక్టరేట్



ఉషారాణి

నకిరేకల్ : నకిరేకల్ పట్టణానికి చెందిన సింగుసాల ఉషారాణికి ఉస్మాయా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఉషారాణి మహిళా వ్యవసాయ కూలీల సామాజిక ఆర్థిక పరిస్థితులు అనే అంశంపై చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగానికి చెందిన ప్రొఫెసర్ కే.బీ రత్నకుమారి ఆధ్వర్యంలో పరిశోధన పూర్తి చేశారు. అమె చేసిన పరిశోధన విజయవంతం కావడంతో ఆవిశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది.

నీలగిరి ఎస్వీటీ మార్కెట్‌లో లక్కీ డ్రా



లక్కీ డ్రా తీస్తున్న మార్కెట్ కమిటీ సభ్యులు

రామగిరి(నల్లగొండ): పట్టణంలోని ఎస్వీటీ మార్కెట్ 35వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం రెండో లక్కీడ్రా తీశారు. డ్రాలో గెలుపొందిన కస్టమర్లకు స్కూటీ, వాషింగ్ మిషన్, రెఫ్రిజిరేటర్, ఎల్‌ఈడీ టీవీ, గ్రైండర్‌లను అందజేశారు. కార్యక్రమంలో మార్కెట్ ట్రస్టు సభ్యులు జెల్లా గణేష్, కర్నాటి యాదగిరి, రుద్రా వెంకటేశం, రాపోలు శ్రీధర్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పెండెం వీరాంజనేయులు, సెక్రటరీ సంగెం విష్ణు, సభ్యులు సూరేపల్లి శ్రీనివాసులు, రాపోలు వెంకన్న, రాపోలు వెంకటేశం, గంజి వెంకన్న, వర్కాల నరేష్, పెద్ది ధర్మభిక్షం పాల్గొన్నారు.

పాస్టర్ల మండల నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

శాలిగౌరారం: యునైటెడ్ పాస్టర్స్ పెలోషిప్ మండల నూతన కార్యవర్గాన్ని శనివారం మండలకేంద్రంలోని చిలుక డేవిడ్ ప్రార్థనా మందిరంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యునైటెడ్ పాస్టర్స్ పెలోషిప్ మండల అధ్యక్షుడిగా బోడ ఇశ్రాయేల్ (అడ్లూరు), గౌరవ అధ్యక్షుడు బాలరాజు(ఆకారం), ఉపాధ్యక్షుడు గాజుల రమేశ్(భైరవునిబండ), ప్రధాన కార్యదర్శి కట్టగూరి లాజర్(వల్లాల), సహాయ కార్యదర్శి మొలుగూరి అంబేద్కర్(అంబారిపేట), కోశాధికారి పెరుమాండ్ల ఎలీషా(పెర్కకొండారం), గౌరవ సలహాదారులుగా గుండ్లపల్లి ఆశీర్వాదం(వల్లాల), చిలుక డేవిడ్(శాలిగౌరారం), కన్వీనర్ కుమారస్వామి(చిత్తలూరు), ఎలక్షన్ కమిషన్ ప్రతినిధులు తాందారు సీమోను(శాలిగౌరారం), హనోక్(ఊట్కూరు) కార్యవర్గసభ్యులుగా యేసురత్నం(గురుజాల), యేసుపాదం (ఆకారం), అనిల్(అడ్లూరు), దానియేల్(అంబారిపేట), యాకోబు(చిత్తలూరు), ప్రభుదాసు(మాధారంకలాన్), ఇస్సాకు(ఆకారం) ఎన్నికయ్యారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

కట్టంగూర్ : విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల ప్రత్యేక అధికారి కోటేశ్వర్‌రావు అన్నారు. శనివారం మండలంలోని చిన్నపురి గ్రామంలో గల మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, దుగినవెల్లి ప్రభుత్వ హైస్కూల్‌ను ఎంఈఓ అంబటి అంజయ్యతో కలిసి ఆయన తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లో వంట గదిని, వంట సామగ్రి, కూరగాయలు, పరిసరాలను పరిశీలించి మాట్లాడారు. తరగతి గదుల్లో వివిధ సబ్జెక్ట్‌లపై విద్యార్థులను ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సి పాల్ మాధవి, హెచ్‌ఎం వెంకటరమణ ఉన్నారు.

విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోని ప్రభుత్వం

- పాలకులు అనుసరిస్తున్న తీరుపై విద్యార్థి సంఘాల ఆగ్రహం
- విద్యా సంస్థల బంద్ విజయవంతం



మునుగోడు: అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేస్తున్న డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు



చండూరు తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

నార్కట్‌పల్లి : ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని కేవీపీఎస్ జిల్లా నాయకుడు దండు ఆరోపించారు. శనివారం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలలను బంద్ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో అమనగంటి గోపి, దండు నాగరాజు, రాజశేఖర్‌రెడ్డి ఉన్నారు.

పౌష్టికాహారం అందించాలి

నల్లగొండ: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాలు, కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్, సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర బాధ్యులు ఇందూరు సాగర్ అన్నారు. చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం నల్లగొండలో పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో పాఠశాలల బంద్ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో కంబంపాటి శంకర్, మల్లం మహేష్, పోలే పవన్, ఆకారపు నరేష్, ప్రవీణ్, సంతోష్, సాయి నవదీప్ పాల్గొన్నారు.

మునుగోడులో రాస్తారోకో

మునుగోడు: ప్రభుత్వ గురుకుల పాఠశాలలతో పాటు సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంఘాల నాయకులు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేశారు. కార్యక్రమంలో ఆయా విద్యార్థి సంఘాల నాయకులు కట్ట లింగస్వామి, పగిళ్ల సాయి, నాగరాజు, దశరథ, సాయికృష్ణ, మనిషా, శివ పాల్గొన్నారు.

నాంపల్లి: ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కారణంగానే రాష్ట్రంలో విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో చనిపోతున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళి కృష్ణ ఆరోపించారు. ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం పాఠశాలలను బంద్ చేయించి మాట్లాడారు.

చిట్యాల: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం చిట్యాల మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాలలను బంద్ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు సురేష్, గోలి సాయికిరణ్, అర్రూరీ ప్రణీత్, అంతటి ఆదిప్రకాష్, అర్రూరీ పవన్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను ఆదుకోవాలి

చండూరు : ఫుడ్ పాయిజన్‌తో మృతిచెందిన విద్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మరళీకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం చండూరు తహసీల్దారు కార్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రవీణ్, పరమేశం, చరణ్, రాజు, సైదులు, సాయి పాల్గొన్నారు.

నకిరేకల్ : విద్యార్థుల సమస్యలపై వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శనివారం నకిరేకల్ పట్టణంలోని పలు పాఠశాలలను బంద్ చేయించి నిరసన ర్యాలీ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అంబటి చిరంజీవి, ముస్కు రవీందర్, పిట్టల అనిల్, సతీష్, రమేష్,ఒగోపిచంద్ పాల్గొన్నారు.

మర్రిగూడ: వసతిగృహాల్లో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి మహేందర్ అన్నారు. శనివారం పాఠశాలలను బంద్ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో సాయికుమార్, జంగయ్య, రమేష్ ఉన్నారు.